కావలెను

సిగరెట్ల యేజన్సీ

గొప్పరకము సిగరెట్లు, గొట్టం పొగాకుకు ప్రతి పట్టణములోను యేజంట్లు కావలెను. ఏజన్సీషరతులు ఉచితంగా పంపబడును. సిగరెట్ల శాంపిల్సుకు పోస్టేజికి ప్యాకింగుకు. 9 అణాలు పంపుడు. వీ. పి. పి. గా పంపబడవు. B (2-82)

FEDERAL (INDIA) CIGARETTES MANUFACTURING CO. P. B. 330, LAHORE.

ఉచితము

నెలకు రూ. 775/-లు గణింపుకోండి

నెలకు రూ. 775/-లు గణింపుకోవాలని కుతూహలం వుంటే, మా రియల్ ఫ్రెంచిగోల్డు ఏజన్సీని సంపాదించుకొనండి. రకములైన ఫ్రెంచిగోల్డు ఒకజత ఫాన్సీగా జులు, ఒకజత నెనిపోసులు, కొత్తమోస్టర్ ఉంగరాలు రెండు కాంపిలుగా పంపబడును ఉచితం:—ఆదరకరాలు, ఏజన్సీషరతులు గల క్యాటలాగు ఉచితం. నేడే వ్రాయకొనండి. A(2-85)

THE ALLIED TRADERS, (A. P.) P. B. 251, Lahore.

సవామేహం, మేహ పొడలకు

పాలసుగంధితైల్యం

సవామేహము, మేహ పొడలు, మచ్చలు, దర్మరోగములు, కీళ్లనొప్పులు మొదలగు వాటిని ఖండించుటలో వజ్రాయుధం. 20 తులి డబ్బీ రు 1-8-0. వి. పి. రు 0-7-0.

పి. శి. ఏ. అండ్ కంపెనీ, ఆయుర్వేదసమాజం, పెరిదేపి, నెల్లూరుజిల్లా.

ఉపవాసదీక్ష.

భోజనానంతరం కడుపులో మంట, బరువుగా నుండుట, విరుగుట్టట్లుండుట యివన్నీ సాధారణంగా కడుపులో తేడా అక్కడక్కడనేకద్రవ. అది ఆహారాన్ని పుళ్లపరుస్తుంది బైసురేటెడ్ మగ్నీషియా, 'Bisurated' Magnesia కడుపులోకి, అది కడుపులో నిలిచిన అమ్లాన్ని తటస్థపరిచి బాధను నివారిస్తుంది. బైసురేటెడ్ మగ్నీషియా 'Bisurated' Magnesia వాడండి. కిటుక్కులందుకెడ్డరు మార్చకుండగను, పిల్లలుగను లభించును.

బైసురేటెడ్ మెగ్నీషియా

నం. 835. V.

ఆంధ్రదేశ వార్తలు

బెజవాడ

జూలై 25:—నిన్న సాయంత్రం మునిసిపల్ హైస్కూలునందు బెజవాడ దేశీయ వైద్యసంఘమువారు బెజవాడ మునిసిపల్ చైర్మెన్ రావుసాహెబు డాక్టరు గోవింద రాజులనాయుడుగారికి, కౌన్సిలర్లు అనుడి గారి వేణుగోపాలరావు, మల్లెల శోభనాచలం, దేవనూరి శిశారామస్వామి, ముత్తంశెట్టి భాస్కరరావుగార్లకు అల్పాహార విందు గావించిరి. చుండూరు వెంకటరెడ్డి గారు అధ్యక్షత వహించిరి. (స్వ. వి.)

ఇంకొల్లు

జూలై 24:—శ్రీ బసవేశ్వరుని యువజన సంఘ సప్తమ వార్షికోత్సవ సభలు జూలైనెల 14 మొదలు 19 వరకు జరుపబడినవి. శ్రీయుత పరిమి లక్ష్మీకాంతశాస్త్రి గారు, శ్రీ గంగవరపు వెంకటరాయశర్మ పాకయాజిగారు, శ్రీమతి కనపర్తి వరలక్ష్మమ్మగారు, శ్రీ మహోపాధ్యాయ, విద్వత్కవిరత్న, పుణ్య ఉమామహేశ్వర శాస్త్రి గారు, శ్రీఅరుసుమల్లి శ్రీనివాసరావు గార్లు ఉపన్యసించిరి. 19 వ తేదీని జరిగిన సభకు శ్రీ ఉమర్ అలీసా కవిగారు అధ్యక్షత వహించిరి. (వ. వి.)

శింగరాయకొండ

జూలై 24:—శ్రీ పద్మశాలుని నరసింహం శ్రేష్ఠిగారిచే నిర్మింపబడిన యస్. కె. మెమోరియల్ క్లబ్ ప్రారంభోత్సవం శ్రీ మట్టా హరినారాయణశ్రేష్ఠి బి. ఏ. బి. ఎల్. గారి అధ్యక్షతిన శ్రీ రావు సాహెబు ఎం. ఏ. అబ్బాయి నాయుడు గారిచే యీ దినం సాయంకాలము జరుపబడెను. పండితులు శ్రీ దేవరపల్లి వెంకట కృష్ణారెడ్డిగారు ఈ క్లబ్బుయందు గ్రంథాలయమును స్థాపించు ప్రయత్నమును హర్షించుచూ రుద్రకవి, పిల్లలమర్రి వీరభద్రుడు మొదలైన పూర్వకవుల కవితకిట్టయిన యీస్థానమందు గ్రంథాలయస్థాపన ముదావహమని నుడివిరి. కందుకూరు ఆర్యవైశ్యులు యీ జనులు తమ కర్ర, కత్తి, సాముల ప్రదర్శించిరి. భవనసిద్ధాంత సదస్యులకు అల్పాహారవిందొసంగిరి. (ఒ. వి.)

గురజాల

జూలై 22:—గత రెండు సంవత్సరముల నుండి స్థానిక పబ్ మేజస్ట్రీటుగా నున్నటువంటి శ్రీయుత టి. బాలకృష్ణదాసూరు తెనాలికి అసిస్టెంటు కమ్యూనిటీ లాప్స్ ఆఫీసరుగా బదిలీకాబడిన సందర్భమున మొన్న సాయంకాలము శ్రీ విక్టోరియా మెమోరియల్ ఆనంద సమాజం తరపున గొప్ప అల్పాహారము దోసంగి వారిని గౌరవించిరి.

గురజాలబోర్డు హైస్కూలు హెడ్ మాష్టరుగా మూడు సంవత్సరముల నుండి పనిచేయుచున్నటువంటి శ్రీయుత కె. నరసింగరావు యం. ఏ. యల్. టి. గారిని రేపల్లెబోర్డు హైస్కూలు ప్రధానోపాధ్యాయులుగా మార్చబడిన కారణమున స్థానిక అధికార అవధికారులు పోటీ బిందోసంగి వారిని చాల గౌరవించిరి.

రేపల్లెబోర్డు హైస్కూలు నుండి గురజాల హైస్కూలు హెడ్ మాష్టరుగా శ్రీయుత అలూరి రామకృష్ణారావు యం. ఏ. యల్. టి. గారిని నియమించిరి. వారు నిన్నటిదినము ఇచ్చటకు వచ్చి ఛార్జీ తీసికొనిరి. (స్వ. వి.)

చీరాలలో మద్యాలధ్వంసే

వినబడడం లేదు

35 వేలమంది పారిశ్రామికులు పస్తులుమాడుచున్నారు

ప్రభుత్వశౌర్యం అవసరమని శ్రీ ప్రకడ కోటయ్యగారి సూచన

చీరాల, జూలై 25:—

చెన్నరాష్ట్ర చేనేత పారిశ్రామికుల సంఘ సాధారణ కార్యదర్శిగారైన శ్రీప్రకడ కోటయ్యగారిట్లు వ్రాయుచున్నారు:-

చీరాల, చీరాల, పేటపాలెం, ఈపూరుపాలెం, పందిళ్లపల్లి, వగైరా గ్రామములలో వున్న 8000 చేమగ్గాల వాధారముగా 40 వేల చేనేత పారిశ్రామికులు జీవనంచేస్తున్నారు. పట్టిబట్టలు, నూలుధరల కంట్రోలు ఆర్డరు ప్రకటింపబడిన ఫలితముగా నూలు ధరలు చాల ఎగుమదిచేయుచూ వున్నవి. నూలుధరల నిర్ణయం జరుగుచుండగా, బట్టలు చౌకగా అందగలవనే వుద్దేశముతో ప్రజలు బట్టలుకొనడం బొత్తిగా మానివేసారు. ఇందువలన చేనేతవస్త్రముల విక్రయము పూర్తిగా స్థగిలపోయినది. పావుకార్లు మగ్గాలకు పని యివ్వడం మానివేసారు. మగ్గాలధ్వంసితో చేతులు గింరుకుమంటూ వుండే చీరాల ప్రాంతాల్లో మగ్గంధ్వంసే వినబడటంలేదు పనిచేస్తున్న మగ్గాలు ఒక వెయ్యికి లోపుగానేవున్నవి. 7000 మగ్గాలు పనిలేకుండా వున్నవి. వాటిమీద ఆధారపడివున్న 35000 పారిశ్రామికులు పస్తులు మాడుతున్నారు.

ప్రభుత్వంవారు యీ విషయంలో వెంటనే పరిష్కారం, యీ దిసగా సహాయము చేయింపి, చేనేతపారిశ్రామికుల నిరుద్యోగమును తొలగించాలి.

1. స్థానికముగావున్న చేనేత కార్మికుల సహకారసంఘంలో కనీసం ఒక వెయ్యి మగ్గాలకైనా పనియాపించి, చౌకగుడ్డను తత్పత్తిచేయించాలి.

2. మద్రాసు ప్రభుత్వంవారు చేనేత పారిశ్రామికుల నిరుద్యోగ నివారణకు ప్రత్యేకించిన ధనసహాయముతో చేనేత కేంద్రాలను యేర్పాటుచేయించి, తద్వారా నిరుద్యోగులైన పారిశ్రామికులకు పని కల్పిస్తున్నారు.

ఇట్లాంటి కేంద్రాలు దక్షిణాదిన పని చేయుచున్నవి. ఉత్తరాదిన బొత్తిగాలేవు. ఒక కేంద్రాన్ని చీరాలలో యేర్పాటు చేయాలని నూలు కమీషనరుగారు లోగడ ప్రయత్నాలు చేసారు. నూలు కమీషనరుగారు యిప్పుడైనా ఆలస్యం లేకుండా ఒక కేంద్రాన్ని చీరాలలో యేర్పాటు చేసి, నిరుద్యోగులైయున్న చేనేత పారిశ్రామికులకు పని కల్పించాలి.

పొన్నూరులో నూలు ధర

పొన్నూరు, జూలై 22:—

పొన్నూరు నియంత్రణాలలో 15-6-43 తేదీనాటికి 20 నెంబరు 10 పౌనులపెట్టె రు 20-0-0 లు 40 నెంబరుపెట్టె రు 26 లు వరకు ధరలు తగ్గినవి. తిరిగి ప్రభుత్వమువారి నూలుబట్ట అర్డినెన్సు పబ్లిష్ చేయుటలో 1 నెల గడువుయిచ్చుట మూలకంగా 20 నెంబరు రు 26-0-0 లు 40 నెంబరు రు 36ల వరకు పెరిగినది.

బట్టమట్టుకు గజము 1 కి 0-2-0 మొదలు 0-8-0 కున్నూ 7 గజముల ధోవతులు చీరలకు 0-8-0 మొదలు 2-0-0 ల వరకు రకములనుబట్టి తగ్గించి అమ్ముచున్నారు. బియ్యము సుందర బస్తా 1 కి రు 26-0-0 లు మొదలు రు 30-0-0 ల వరకు అమ్ముచున్నారు. (స్వ. వి.)

శిద్దరాంపురం

కొమపు పనులు

కొత్తచెఱువుయందు మరియొక సెంటరు ప్రారంభింపబడును

పెనుకొండ, జూలై 25:—

ఈ తాలూకా, బుక్కపట్టణము వద్ద (అనగా శిద్దరాంపురం) యొద్ద సుమారు 3 నెలలుగా ఫారెస్ట్ రిలీఫ్‌పనులు జరుగుచున్నవి. అవటికి బుక్కపట్టణము కొత్తచెరువు ఫీరాక్లనుండి సుమారు 10, 18 మైళ్ళనుండి, కూలీలు వచ్చుచుండిరి. కొత్తచెరువునందు యొక సెంటరు ఏర్పరచుట ఉచితమని, అధికారులు ప్రభుత్వమునకు వ్రాసియుండిరి.

ప్రభుత్వమువారు, కూలీల కష్టములు గమనించి, అధికారులయొక్క సలహాను అంగీకరించుచు కొత్తచెరువునందు యొక సెంటరును ఏర్పరచుటకు అంగీకరించుచు యుత్తర్వు పంపిరి.

రాయలవు జూలై నెల 1 వ తేదీనుండి ఈ సెంటరు ప్రారంభమగునని తెలియుచున్నది. ఇప్పుడు కూలీలసంఖ్య 7,000 కు మించినది. వర్షము యిప్పటివఱకు రాకున్నది. యీ కాస్తలో కర్షణానిమిత్తము, పెట్టపైరులు నాటుటకు కాలము మించిపోవును. మరియు నాటిన రాగిపైరు ఎండిపోవుచు రైతులు భయపడుచున్నారు. (స్వ. వి.)

పరీక్షలో ఫోర్జరీ

ముద్దాయిలకు కఠినశిక్షలు

బెయిలుపై విడుదల

కడప, జూలై 28:—

కడప ఫస్టుక్లాసు స్పెషల్ మేజస్ట్రీటు గారైన శ్రీ వి. సత్యనారాయణ నాయుడు. బి. ఎ., గారు ఈదినము, ఇంతకుముందు కడప జిల్లాకలెక్టరు ఆఫీసులో హుజూరు శిరస్తదారుగాయుండి; ప్రస్తుతము సస్పెండులోనున్న శ్రీ సి. మస్తురామకృష్ణన్, ఎం. ఏ., గారిని ఇదివఱలో కడప జిల్లా కలెక్టరు ఆఫీసులో హుజూరు 2వ సుమాస్తాగా యుండి, ప్రస్తుతము సస్పెండులోయున్న శ్రీ వి. రామానుజాచారి గారిని, ఇ. పీ. కో 465 (ఫోర్జరీ) 471 (ఫోర్జరీ పత్రమని తెలిసియు దానిని న్యాయమైన దానిగా ఉపయోగించుట) 120 బి. (శిక్షయుచేయుటకై కుట్ర పన్నుట) 465 (మోసము చేయుటకు ఫోర్జరీ చేయుట) అను సెక్షనుల క్రింద దోషులుగా భావించి ఒకొక్కరిని రెండు రెండు సెక్షనుల క్రింద ఒకొక్క భాగము కు ఒకొక్క సంవత్సరము కఠినశిక్ష యొసగిరి. ఈ సెక్షనులక్రింద యొసగబడిన శిక్ష అంతయు ఒకేమారు అనుభవింపవలెనని తీర్పిచ్చివేసిరి.

ఏ-1; అయిన శ్రీ సి. మస్తురామకృష్ణన్ గారు కడపజిల్లాకలెక్టరుగారి ఆఫీసులో హుజూరుశిరస్తదారుగాయుండి, డిప్యూటీ కలెక్టరు అగుటకై రెండవభాగములో ఉత్తీర్ణుడుకావలసియుండి; 1941 సంవత్సరము మే నెల 31 వ తేదీ జిల్లాబోర్డు మీటింగుహాలులో నెన్నపురి పబ్లిక్ వర్కుస్ వారిచే జరుపబడిన రెండవభాగ (తెలుగుభాష) పరీక్షకు అసిస్టెంటు సూపర్ ఇంటెంటుగా శ్రీ రామానుజాచార్యులు నియమింపబడుటయందు జయమొందెననియు: శ్రీ రామానుజాచారి గారు ఆర్డర్లు భాషలు నుండి తెలుగు భాషకు భాషాంతరీకరింపవలసిన భాగమును శ్రీ ముత్తురామకృష్ణన్ గారికిబదులుగా ఆయనే భాషాంతరీకరించి శ్రీ ముత్తురామకృష్ణన్ గారికి ఒసగెననియు, శ్రీ ముత్తు రామకృష్ణన్ గారు ఆ ప్రత్యుత్తర పత్రమును (అనగా శ్రీ రామానుజాచార్లు వ్రాసిన భాగమును) ప్రత్యుత్తరములవాయు పుస్తకములోయుంచి ప్రధానాసూపర్ ఇన్ టెండెంటుగారికి ఒప్పగెననియు అందుకల్ల నూటికి 81 మార్కులు లభించి పరీక్షలో ఉత్తీర్ణుడాయెననియు ప్రాసిక్యూషన్‌వారు శ్రీ ముత్తు రామకృష్ణన్ శ్రీరామానుజాచార్లగారిపై ఛార్జిపెట్టిరి.

మేజస్ట్రీటుగారు ప్రాసిక్యూషను పక్షమున 18 మంది సాక్షులను విచారించిన తర్వాత ఇం॥ పీ॥ కో॥ 458; 84; 465; 471; 114 వ సెక్షనుల క్రింద ఛార్జీ పెట్టగా ముద్దాయిలు తాము నిర్దోషులమని చెప్పిరి అందుపై ముద్దాయిల పక్షమున 2 మంది సాక్షులను విచారించిన తర్వాత ఏలాటి సందేహమునకు ఆస్పదము లేకుండా ప్రాసిక్యూషను వారు కేసును బుజువు పెట్టిరి, అని తెలుపుచూ పైన కనబఱచిన సెక్షనుల క్రింద ఇద్దరు ముద్దాయిలు దోషులని మేజస్ట్రీటుగారు భావించి, పైన చెలిపినటుల ఇద్దరికిని శిక్ష యొసగిరి. 1 వ ముద్దాయి గొప్ప విద్యావంతుడై సంఘములో గౌరవస్థానమును అనుభవించుచుండి నందున శ్రీ ముత్తురామకృష్ణన్ గారికి మేజస్ట్రీటుగారు "బి" క్లాసు యొసగిరి. శ్రీ రామానుజాచార్లుగారికి "సి" క్లాసు యొసగిరి. వీరు బళ్లారి ఆలియూరు జైళ్లలో శిక్ష అనుభవించుచటుల ఉత్తర్వు చేసిరి.

బెయిలు

కడప సెషన్సుజడ్జిగారైన శ్రీ ఎ. అనంతరామయ్యగారు ఈ దినము ముద్దాయిలు ఇద్దరికిని బెయిలు ఒసగిరి. (స్వ. వి.)

గొప్పఇంటి వివాహాలు

నర్సాపురం, జూలై 20:—

మొగలతుర్రు వాస్తవ్యులు శ్రీ రాజా కలిదిండి కుమారలక్ష్మీవరసింహరాజు బహద్దర్ గారి జ్యేష్ఠకుమారుడు చి॥ రాజా దేవీప్రసాదవరమా వెంకట సూర్యనారాయణ కుమారలక్ష్మీ లక్ష్మీకాంతరాజుబహద్దర్ గారికిన్ని, మ్యాదలపర్రు గ్రామకాపురస్థులు శ్రీ దాట్ల రామభద్రరాజు గారి తృతీయ పుత్రిక చి॥ సౌ॥ సరస్వతీదేవికిన్ని అత్యంత వైభవముగా వివాహము జరిగెను.

నిన్నసాయంకాలము మొగలతుర్రుకోటలో అతిథులకు అల్పాహారవిందు గావింపబడెను. తాలూకాలోని పెక్కండ్రు విద్వాంసులు ఆశీర్వదించిరి. (స్వ. వి.)

బెజవాడ, జూలై 25:—

శ్రీ కొట్రుకర్ల మధుసూదనరావు గారి పుత్రిక చి॥ సౌ॥ సుశీలమ్మను పెనమలూరి శ్రీరామమూర్తి గారి తృతీయపుత్రుడు శ్రీరాములుగారికి యిచ్చి మొగల్రాజపురములో శుభ్రపరుచాందినీ జాతీయపతాకములు మహాత్మా గాంధిగారి బొమ్మచిత్రముతో అలంకరింపబడిన పందిరియందు అతివైభవముగా వివాహం జరుపబడెను. (స్వ. వి.)

సంపాదకీయ లేఖ

గుంటూరుజిల్లా

మెట్టతాలూకాలు

క్షామపరిస్థితుల నెవ్వరు గమనించుకున్నారు

ఆంధ్రమహాసభవారైనను ఈవిషయమై శ్రద్ధతీసికొనవలెను

ఆంధ్రపత్రికాసంపాదకులకు: —

అయ్యా,

మహాసంగ్రామమువల్ల ధరలు విపరీతముగా పెరుగుటయు ప్రజలు కొనుక్కోవడం వల్ల పీడింపబడుటయు సర్వజన విదితమే ఆంధ్రరాష్ట్రములో దత్తమండలములకు కరువు విపరీతముగా వచ్చి ప్రజలు మాడిక మలమల మాడిపోవుచున్నారనియు, రాయలసీమ మొదలగువారణనిధి వసూలు కావలయునని వార్తాపత్రికలలో ఇవేరల అనేకవ్యాసములు విలేఖరులు వ్రాయుచున్నారు. దత్తమండలములకు కరువు ఇంతగా గుంటూరుజిల్లాయే ద్వారవాసుగుంటూరుజిల్లాలో 4 తాలూకాలు మాగాణి భూములుగలవియూ, వంగవోలు, కనిగిరి సత్తెనపల్లి, వ్యారాలపేట, పల్నాడు, గుంటూరు పగమున్నూ పూర్తిగా పెట్ట భూములు కల్గియున్నవి ప్రతిసంవత్సరము పంటలు పగభాగమునకు తక్కువగానున్నవి సకాలమునకు వానలులేకపోవుటతో ప్రజలు పీడింపబడుచుండగా ప్రస్తుత మహాసంగ్రామమువలన ధరలు విపరీతముగా పెరుగుటవలన క్షామపీడితులైన యీ తాలూకాల ప్రజలబాధలు ఆంధ్రమహాసభలో నుండు సంఘములవారు గుర్తించలేదు, పరిగణించలేదు ఆంధ్రమహాసభవారు నిద్రపోవుచున్నారా? రాయలసీమలోపాటు పైపెట్ట తాలూకాలుగూడా క్షామపీడితములై తీవ్రబాధలతో అల్లలాడుచు ప్రజలు బాధలపడుచున్నారు. జొన్నలు రు 1 కి 3½ శేరు అమ్ముకుండుగా బియ్యముధర చెప్పకలసిందేమి? కావున గుంటూరుజిల్లా ఆంధ్రమహాసభవారు వెంటనే పెట్టతాలూకాల తరపున నొక మహాసభను గాంధీచరలయునియు పూర్వము దైత, తేలుకట్ల, ప్రాజక్టుల ప్రభుత్వమువారు అమలులోపెట్టు ఎత్తివేయుచున్నారు గనుక అది తిరిగి పునరుద్ధరింపవలెనని ప్రభుత్వమువారిని కోరుటయు ముఖ్యాధికారులపై యున్నది. కావున వెంటనే పెట్టతాలూకాలతో ఏ పనియొక చోట సభగానించెదరని నమ్ముచున్నాను.

మేళ్ళచెర్వు ఆంజనేయశాస్త్రి.

౨-౮-౪౩, నరసారావుపేట

శ్రీ విశ్వనాథ సత్యనారాయణగారు

బొంబాయి ఆంధ్రమహాసభ సన్మానం

బొంబాయి, జూలై, 20:—

బొంబాయి ఆంధ్రమహాసభవారు తమ 20 తారీఖు ఆదివారం సాయంత్రం మహాకవి శ్రీ విశ్వనాథ సత్యనారాయణగారికి వారి సోదరులైన ఉభయభాషాప్రవీణ విశ్వనాథ వంశశేఖర్లు గారికి అభినందన స్వాగత మొసంగిరి.

బొంబాయి ఆంధ్రమహాసభ కార్యదర్శి శ్రీ శ్రీరంగరావు హనుమంతరావుగారు అధ్యక్షత వహించిరి పలువురు ఆంధ్రస్త్రీలు పురుషులు సభ వలయంగరించిరి.

ప్రథమమున అధ్యక్షులు మహాకవిగారిని వారి సోదరులను సభ్యులకు పరిచయించిరి.

తర్వాత శ్రీ వెణ్ణెలకంటి రామలింగస్వామిగారు ఆంధ్రభాషలో మహాకవిగారి అనేక కొత్తపోకడలు, ఆదర్శములు చూపెనియు, అందుకు ఆంధ్రులు వారికి కృతజ్ఞత చూపవలయునని నుడివిరి.

కవిగారి ప్రత్యుత్తరం

మహాకవిగారు మాట్లాడుచు ప్రతిజాతి ప్రత్యేకలక్షణములు కలవనియు, ఆంధ్రజాతిలక్షణములు యితరులకు లేవనియు, కవిత్వము కట్టుబాటులలో గాక విశ్వతోముఖముగ నుండవలయునియు, అజంతా ఎల్లోరా, గుహలలోని చిత్రములు, శిల్పములు హైందవజాతి ప్రత్యేక నూతన సందేశములను తెలుపుచున్నవని నుడివిరి, వారి రామాయణమునుండియు యితర కావ్యములనుండియు విద్యార్థులను దీవించి విద్యార్థులు ఆనందిమగునట్లు చేసిరి.

సభవారి తరపున శ్రీ బూతి నాగేశ్వరరావుగారు మహాకవిగారికి పట్టుశాలువను అర్పించుచు మహాకవిగారికి నడివాడిపాటులు వీనులు అలంకారపై నెక్కించి పూర్వపు చిత్రపర్తులు కవులను గౌరవించి రితిగా గౌరవించిరని నుడివిరి.

మహాసభ కార్యదర్శి శ్రీ కోటంరాజు ప్రభాదరావుగారి అభినందనములతో సభ జయప్రదముగా ముగిసెను. (వ. వి.)



మీ సేవకుని

కొక గడియారం కావాలి!

సేవకులకే కాక, పనిచేయువారందరికి సరియైన కాలం చూపు గడియారం అవసరం. అట్లాంటిది ఈ కీలెస్ లివర్ గడియారాలలో కోరుకుంటుంది. కొలాన్ని సరిగా చూపించు నమ్మకమైన యంత్రము. ఇది తేలికగా దానివెల రూ 28/-లు మాత్రమే.

కొంతమంది వర్తకులు అలాంటి గడియారాలను అతి చౌకధరలకు అమ్ముతారు. వాటిలోని సామానులు మంచివి కావు, అవి నాణ్యమైనవి కావు, వాటికి ఖర్చుపెట్టేస్థ "వెస్టెండ్ వాచ్ కంపెనీ" అను పేరుగల గడియారానికి రూ 28/-లు వెచ్చించడం మంచిది. ఆ పేరేనాణ్యతకు మీకు గ్యారంటీ.

వెస్టెండు వాచ్ కంపెనీ,

బొంబాయి — కలకత్తా.

వెస్టెండు వాచ్ కంపెనీ లేడీస్ వాచు గడియారం 15" సైజు, నికిల్ కేసు, రోమన్ లేక అరబిక్ అంకెలుగల పాలా డెజలు.....రూ. 28/- కేడియం డయలుకు రూ 3/- అధికం.

WEST END WATCH Co
BOMBAY CALCUTTA

పునర్యౌవనం పొందేదెట్లా?

రెజువైన్ చికిత్సవలన యౌవ్వనం త్రిగి పొందవచ్చును. దానిని సేవించు వన్నాళ్లు నిద్రహీనుడై కల్గియుండవలెను లేకపోతే దానిని సేవించి ప్రయోజనం లేదు. మొదటిరోజునకే గొప్పతనం కనిపిస్తుంది. రెండు డోసుధాలున్నవి ఒకటి లోపలికి పుచ్చుకునేది. రెండవది పైపూతకు. దానిని సేవించు పూర్తి కాలానికి రెజువైన్ అని చెప్పబడును ఈ రెండుమంచుల గుణము మొదటి మోతాదుకే కనిపించును. ఆరోగ్యవంతుడు దీనిని సేవించినచో యౌవ్వన సౌఖ్యాన్ని పూర్తిగా అనుభవించగలడు 4(2-79)

పూర్తిమోతాదు రు. 5/- పోస్టేజి 0-11-0 ప్రత్యేకం నిగ్రహశక్తిగలవారికి మాత్రమే బోధించబడును.

అడ్రసు:-AKSIRI DAWA KHANA, Kalan Mahal (A P M.) P. B. 41, DELHI.

Get Back the Happy Days of YOUTH IN 7 DAYS BY FORCE OF REJUVINE COURSE

ఫ్రాక్టిసులు: అప్పా అండ్ కో, వైనాబజారు, మద్రాసు

నాన్కో

రబ్బర్ వర్క్సు, కోయంబత్తూరు.

గుర్రపుబళ్లలోను, రిక్షాలలోను, బండ్లలోను, బిళ్లీయాలు, జట్కాలలోను ప్రయాణం సుఖప్రదంగా వుండేందుకు

నాన్కో క్యాబ్ టైర్లు.

(శాశ్వతకు పని చేయుటానికి నాన్కో నుర్తు-బజారులో కెళ్లి చక్కనివని, శ్రేష్ఠమైనవి

వేజీలు 840 సంపూర్ణభక్తవిజయము వెల 6-0-0

భరతఖండ సంతయు సంచరించి, అనేకతీర్థ క్షేత్రములను భక్తులను సాధులను సేవించి విజ్ఞాన మార్జించినట్టిన్ని, ఆంధ్ర, ఆంగ్ల, హిందీ, బంగాలీ భాషలలో మహాపండితులైనట్టిన్ని శ్రీ జొన్నలగడ్డ సత్యనారాయణగారు తిగా రిది రచించినారు. దళసరికాగితాలు. కాలికో బైండు. రు 6/- ముందే పంపి రైలుస్టేషన్ తెలుపువారికి అర్థభాగ భరించి పుస్తకముంపెదము. అన్ని పుస్తకాల షాపులలోను దొరకును. సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి.

బహిష్టు—తెల్లరజంబట్టలై వా, కిలుతరలజి (కిష్టత్తు) స్యారంటీగా, పనికిరాకుండా, ఋతుస్రావకారణం ఋతుస్రావము చేయుట. సంతానలోపాలకిమాత్రమే చేస్తుంది. రూ. 3/-, పోస్టేజి 12 అ. చేరు. మొదటి వ్యాధులకు (ప్రత్యేకమందు రు 5/-.అ.పి.అ.12 చేరు.

Mrs. P. DEVEE, F. D. S., (M. A.) Tollygunge. Calcutta

కుష్ఠు, బొల్లి వైగెరా

మేహమచ్చలు, సెగ, సవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స: క్యాటలాగు ఉచితము. జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి రెడ్డి & కో. (రిజిస్టర్డు) గోపాలపురం, తూ॥ గో॥ జిల్లా.

అగ్ని, మోటారుకారు భీమాకు

యునైటెడ్ ఇండియా

ఫైర్ అండ్ జనరల్ ఇన్సూరెన్సు కం॥ లి॥

యునైటెడ్ ఇండియా బైఫ్ బిల్డింగు, ఎస్ప్లనేడ్, మద్రాసు.

టెలిఫోన్: 4241 Grams: "UNIGEN" పోస్టు బాక్సు: 1207.

డబ్బుకు తగినవిలువ



చిరల్లగా నుండును.

అనుజ పనగలది.

తృప్తికరంగా నుండును.

చెవుడు

చెవుడు జాగొట్టునదా చెవుడుగాని, చెవికిసంబంధించిన మరి యేజబ్బయినగాని పోగొట్టునట్టి ఒక గొప్ప అద్భుతమైన క్రొత్తయుంది. ఎంతకాలమునుండి ఉన్న చెవుడైనను, నిస్సందేహముగాపోవును. చెవిటివారు స్వచ్ఛముగావిందురు. చెవుడు కొంచెమైనను, ఎక్కువగా నున్నను, పూర్తిచెవుడైనను, తీరని చెవుడైనను, జ్వరమువలనగాని, నరములబలహీనతవలనగాని గొంతునష్టమవలనగాని, ముక్కుమరియే ఇతర అవయవములవల్లగాని కలిగిన చెవుడైనను అనుమానము లేకుండ మానును. దీనికొరకుటకూడా అగును. మరియు వినికిడిశక్తి శాశ్వతముగ నుండును. ఈ ఔషధమును వేసుకొనువేలు చెవిటివారు బాగుగా వినగల్గుచున్నారు. ధర రు. 10 పోస్టేజి వేరు

ఏజంట్లు:—అప్పా అండు కంపెనీ, 286, వైనాబజారురోడ్డు, మద్రాసు.

మైసూరులో బిచ్చగాండ్ర సమస్య

ఉపసంఘంవారి సూచనలు

బెంగుళూరు, జూన్ 27:—

మైసూరు సంస్థానంలో బిచ్చగాండ్ర సమస్యనుగురించి ఆలోచించడానికి సంస్థానం ప్రభుత్వంవారొక ఉపసంఘమును ఏర్పరచారు. వీరి పరిశీలనకు ప్రభుత్వంవారికి నివేదికను పంపారు. ప్రస్తుతం మైసూరుసంస్థానంలో వున్న బిచ్చగాండ్రలో యీసంస్థానంలో నే పుట్టి పెరిగినవారినితప్ప తక్కినవారినందరినీ యీ సంస్థానంలో నుంచి పంపివేయవలెను. పరిశీలనకు పంపివేసేందుకు ప్రయాణపు ఖర్చులకు కావలసిన ధనమును ప్రభుత్వంవారే యియ్యవలెను. తక్కినవారి విషయంలో చేరువేరు స్థలములలో బిచ్చగాండ్ర కేంద్రములను (కాలనీ) ఏర్పరచవలెను. బిచ్చగాండ్రలో యెవరు యేపనిని చేయగలరు తాలో ఆపనిని వారిచేత చేయించవలెను. ముఖ్యంగా స్వయ సాయపు పనులను చేయించవలెను. స్వయ సాయము, బట్టలనేత, వాపలనల్లడం, మొదలైన పనులను భిక్షకులకు నేర్పించవలెను. ఈ సంస్థానాని కంతటికిన్ని ఒక సమాయిక ప్రధాన సంఘమును యేర్పరచవలెను. భిక్షకుల సామర్థ్యమునుబట్టి భిక్షకవారికి వేరువేరు పనులను నేర్పేస్థలాలకు వారిని పంపించేందుకు వేరువేరు సెంటరుల నేర్పరచవలెను. వీధులలో తిరిగి ప్రజలు బిచ్చమెత్తుకోకుండా చెయ్యడానికి ఒకచట్టమునుకూడా చేయవలెను అని ఉపసంఘంవారు తమ నివేదికలో వ్రాశారు. ఒక చిన్నపుస్తకంకూడా వ్రాసి పంపారు.

కలకత్తా హైకోర్టులో కోర్టు ధిక్కరణ నేరం కేసు

కలకత్తా, జూన్ 28 —

డి. డి. చట్టం 26-వ నిబంధనకింద దొరసాలలో డిటెన్యూలుగా వుంచబడిన నిహారేందుదత్తముజందారు-శివనాథబెనర్జీ గార్లు మొదలైనవారిని వదలివేయవలె నని యీ మధ్యను హైకోర్టువారు గావించిన ఉత్తరువుకు వ్యతిరేకంగా ప్రవర్తించినందులకు బెంగాలు ప్రభుత్వంవారి ప్రధాన కార్యదర్శి శ్రీ. ఆర్. జైముర్, పోలీసుపార్టుమెంటు అదనపు కార్యదర్శి ఏ. ఇ. పోర్టరు గార్లు మొదలైన ఉన్నతోద్యోగులకు కోర్టుధిక్కరణ నేరానికిగాను నోటీసుపంపారు. దీనిగురించి యీవారి ప్రధాన న్యాయమూర్తి యన్నా, న్యాయమూర్తులు మిత్తర్, హీండికుగార్లున్ను పునఃజెంది గావ్పకి విచారణ చేశారు.

హైకోర్టులో తప్పకుండా తమకు న్యాయం జరుగుతుందన్న గట్టినమ్మకం ప్రజలకు సడలిపోయి వుంది. పోలీసువారు హైకోర్టువారి ఉత్తరువులను యీరీతిగా తృణీకరించినందులకు హైకోర్టువారిపట్ల ప్రజలకు గల నమ్మకంకూడా తొలగిపోతుందని పెటిషనరు న్యాయవాది కోర్టులో విన్నవించేశారు. రేపు మళ్లీ విచారణ జరుగుతుంది.

బొంబాయి హైకోర్టు-స్పెషలుకోర్టు ఆర్డినెన్సు

బొంబాయి, జూన్ 28:—

స్పెషలు క్రిమినలుకోర్టు ఆర్డినెన్సును రద్దుచేస్తూ యిటీవల గవర్నరుజనరలు చేసిన కొత్త ఆర్డినెన్సుకూడా సరియైనది కాదు అని కొంతిలాలు మంగళదాసు, కానూభాయి సత్యవరలాల్, బుధాభాయి శేఠవలాల్ గార న్యాయవాదులు యీనాళ బొంబాయి హైకోర్టులో పిటిషను పెట్టారు.

ఉచితము

నెలకు రు 750 లు ఆశించుకొనండి

ఆందులోను, కాంతి, కళలలోను అపలబంగారంతలె నుండు మా ప్లాటినం న్యూగోల్డు ఆభరణాలు అమ్ముము ప్రతి నెల మీకు చాలా డబ్బు సంపాదించు కొనగలరు.

బంగారు పెనగొలుసు, ఒకజత గుండీలు, ఒకజత చెవిపోగులు, ఒకజత గాజులు, ఒక జొంబాయి ఫ్యాషనుకు ఉంగరము గల శాంపిలు పెట్టె శాంపిలుగా పంపబడును. 1 (2-103)

ఏజన్సీస్థానములు క్యావలసి ఉన్నవి.

STERLING NEW GOLD CO., (A. P. M.) P. B. 262 Lahore.

రూ. 1,000 లు పందెం

అద్భుతమైన పరిశోధన

మాజిక్ ఉంగరం

మాజిక్, కనికట్టువిద్యామూలంగా తయారు చేయబడిన యీ ఉంగరం అద్భుతమైన కార్యాలను చేస్తుంది. అపాయం, రోగం నుండి కాపాడుతుంది. దుష్టగ్రహ లేమి పనిచేయలేవు. ప్రణయం, వ్యాజ్యాలు, నేరలలో జయంపొంది, మితిలేనిధనం ఆర్జించగలుగుతారు వేయేల ఈ ఉంగరం మీకు అంగరక్షకు. వల రు 1-15-0 లు భోగ్యేవేరు సుంకాలేదని ఋజువు చేస్తే వెల వాపసు. 2 (2-80

SHRI RATNAGIRI SWAMI, B. No.282, (A.P.M.) LAHORE

హైదరాబాదుకు అధికలాభాల పన్ను

నైజాం ఆర్థికశాఖవంత్రి వివరణ

హైదరాబాదు, జూన్ 25:—

హైదరాబాదులోకూడ యుద్ధమువల్ల కలిగిన అధికలాభాలపై పన్ను విధింపబడబోవుచున్నది. అందుకై ఆర్థికశాఖామంత్రిగారు చిత్తుబిల్లును తయారుచేసి ప్రకటించినారు. రు 24,000 కు తక్కిన లాభాలపై ఈ పన్ను విధింపబడదు. భూములవల్ల ఆదాయమువచ్చే జాగీరుదారులపైన, వకీళ్లు, డాక్టరులు, హకీములు, ప్రభుత్వోద్యోగుల పైనున్ను నియమింపబడు పరిశ్రమలవల్ల వ్యాపారములవల్ల పన్ను అధిక లాభాలపైనవే పన్ను విధింపబడును. యుద్ధమునకు పూర్వము వచ్చు లాభమునకును ప్రస్తుతము యుద్ధ పరిస్థితులవల్ల లభించు లాభమునకును గల భేదములో నూటికి 40 చొప్పున పన్ను వైకొనబడును. నూటికి 20 రూపాయల డిపాజిట్టు తీసుకొనబడును. డిపాజిట్టుపై సంవత్సరానికి నూటికి రు 2 చొ॥ వడ్డీ యిచ్చబడును.

కడచినవారం ఆర్థికశాఖా మంత్రిగారు పత్రికావిలేఖరులతో కలసి అధిక లాభాల పన్ను విషయమై మాట్లాడిరి. ఈపన్నువల్ల పన్ను ఆదాయము నిజాం రాజ్యమునందున్ని భాగములనున్న దీనప్రజల కుపయోగపడునట్లు ఖర్చు పెట్టబడునని యు, యుద్ధమునకు పూర్వము వచ్చు లాభములు లభించుచుండగా యుద్ధపరిస్థితులవల్ల లభించు లాభాలలో నూటికి 40 వంతునే ప్రభుత్వము పన్నుకింద తీసుకొనుచున్నదికావున ప్రజలలోగల పాతపరిశ్రమలకు దెబ్బ తగలదనియు, యుద్ధకాలములోనే ఉండకలిగి సమ్మెట రూపుమాసిపోవుటకు బలహీనమైన కేళభాగ్యాని కుపయోగకరము కానట్టి పరిశ్రమల పెట్టకపోయినను నష్టములేదనియు, ఈ పన్నువల్ల వస్తువుల ఖరీదులు పెరుగుదనియు ఆదాయపు పన్ను మున్నగు పన్నులు కొనుటకు పోలాపూరు మిల్లుబట్ట ఏ పన్ను లేని హైదరాబాదు మిల్లుబట్ట ఖరీదు తక్కటిగానే ఉన్నదనియు కోట్ల వలసలకి దీనికి సంబంధంలేదనియు, ఈ పన్ను యుద్ధముగాక యుద్ధమువల్ల కలిగిన పరిస్థితులు ఉండునంతవరకే ఉండుననియు తెల్పిరి.

(స్వ. వి.)

కొత్తవల్లి డివిజనులో నీటి సప్లయి ఇబ్బంది

శ్రీ ఆంధ్రపత్రికా సంపాదకులకు

శర్మా,

కొత్తపేట డివిజనులోని నరేంద్రపురం పంచాయతీలో వెలమనీటి యెద్దడి ఎక్కువగా ఉంది. పెద్దపంటలరోజుల్లోనే, గోదావరికి నీరు తగిలినప్పటికీ నీరు సప్లయిచేయకపోవడం, ప్రభుత్వాధికారులను ప్రార్థించినా నిర్లక్ష్యంగా ఊరుకొనుచుండుటచే పంటలు దెబ్బతినుచున్నవి. దేశమంతా కరవుగావున్న ఈరోజుల్లో ప్రభుత్వం ఇలా అధికోత్పత్తి కుంటుపడ్డాపున్నా మామూలుపంటల విషయంలోనే అశ్రద్ధచూపుచున్నారంటే విచారించతగినవిషయం. గన్నారంనుంచి వచ్చే కొత్త కాల్వక్రింద భూములకుకూడా నీటి సప్లయిలేదు. దమ్ములు చేసుకోవడంకి రైతులు పడుపాట్లు పడుచున్నారు. గోదావరిలో నీరు వుంది. మా డివిజనుకు యెరువులు యీ సమయానికి సప్లయి చేయలేదు. అగ్రికల్చరుడిమాను స్ట్రీటరును అడిగితే నాకేం తెలియదు, ఎరువులు రాలేదంటారు. ప్రభుత్వంవారు ఎరువులవిషయం తగుశ్రద్ధ తీసుకొని అధికపంటలకు తోడ్పడాలని ప్రార్థించుచున్నాను.

ఇట్లు

సుపర్ల సూర్యనారాయణమూర్తి.

ముంగండ.

తెనాలి

జూన్ 25:—తెనాలిలో న్యాయవాది ప్రముఖులు రావుసాహెబు శ్రీ చింతమనేని కనకరాయయ్య చౌదరి బి. ఎ. బి. యల్. గారి గౌరవార్థమై నిన్నటిరోజున తెనాలి మునిసిపల్ బాలికా పాఠశాలలో శ్రీ మర్రెడ్డి సర్దారెడ్డిగారు (తూములూరు) అల్పాహార విందు గావించిరి. (స్వ. వి.)

రేపేంద్ర పాడు

జూన్ 26:-ఇప్పటి నవ్యభారతీ పురుషుల మనుండి స్కూలుఫైనల్ (లేదా లెవ్) పరీక్షకు హాజరైన విద్యార్థులు నూటికి అనుపదిమంగా ఉత్తీర్ణులగుటయు, వారందలు ద్వితీయ శ్రేణిలో (శకండు క్లాసు) జయమందుటయు సంభవించిన సందర్భమున వారికి సత్కార పూర్వకముగ బహుమతులనిచ్చి హితవచనములు గరపుటకు ప్రత్యేకసమావేశము 19 వ తేదీ శ్రీ రాజపేయ వరప్రసాదరావుగారి అధ్యక్షతగ్రహిత జరుపబడెను.

ఉత్తీర్ణురాలైన శ్రీమతి సర్రా జానకీదేవిని (ఇందుపల్లి కృష్ణాజిల్లా) తెలుసనాట శ్రీ విద్యాభివృద్ధికి సాయపడు సంస్థవారు బహుమతి ఆంధ్రదేశ గ్రంథాలయసంఘ కార్యదర్శి శ్రీ పాతూరి నాగభూషణముగారు బహుమతుల నిచ్చుటతో సభ సమాప్తమాయెను. (ఇ. వి.)

ఇంగ్లీషు అంతర్జాతీయ భాష కావాలి

మిత్రరాజ్యాల విద్యాశాఖా మంత్రుల ఆలోచనలు

లండను, జూన్ 28:—

మిత్రరాజ్యాల విద్యాశాఖా మంత్రులు లండనులో సమావేశమై ఇంగ్లీషు భాషను అంతర్జాతీయ వ్యవహార భాషగా నిర్ణయించుటకు ఆలోచిస్తున్నారు. ఇందుకొరకై ప్రత్యేకమైన కమిటీ ఒకటి నియమింపబడెను. వారు త్వరలోనే అందుకు తగిన ఆచరణ విధానమును నివేదిస్తారు. ప్రపంచమంతటను ఎక్కువ ప్రచారంలోనున్న భాష ఇంగ్లీషుభాష. జాతిరత్నాలు ఎప్పటినవి ఫ్రెంచిభాషయన్ను స్పెయిను భాషయన్ను. వ్యాపార ప్రపంచములో ప్రపంచమంతటను ఇంగ్లీషులో ఉత్తరపత్యుత్తరాలు జరుగుచున్నది.

చాలా రాజ్యాలు ఫ్రెంచిభాషనే అంతర్జాతీయ వ్యవహారాలకు ఉపయోగిస్తున్నాయి. అట్టి రాజ్యాలు ఇంగ్లీషును ఉపయోగించుటకు ఆక్షేపించగలవు. కాని, ప్రపంచంలోని అత్యధిక సంఖ్యాక రాజ్యాలు ఇంగ్లీషులో అంతర్జాతీయ వ్యవహారాలు సాగించుటకు ప్రారంభిస్తే కొలక్రమేణ యితర రాజ్యాలుకూడా ఆ పద్ధతినే అనుసరించగలవు.

శాసనసంఘ సభ్యులకు జీతంగల పదవులు

కరాచీ, జూన్ 28:—

సింధు అసెంబ్లీలో యీవారం వక్ఫ బిల్లు ప్రవేశపెట్టబడెను. ఆదాయము వచ్చే వక్ఫవని యుద్ధకార్యాలకు సంబంధించినదని గవర్నరు సర్టిఫికేటు చేసిన యెడల శాసనసంఘ సభ్యులలో యెవరైనా ఆ పదవిలో చేరి స్వీకరించి దానివల్ల వచ్చే ఆదాయమును అనుభవించడానికి యీ బిల్లువల్ల శాసనసంఘాల సభ్యులకు అధికారము యియ్యబడెను.

హిట్లరు సన్నాహం

(1-వ పేజీ తరువాయి)

నాలామంది పార్టీ సభ్యత్వంపద్దకు తంటాలు పడుతున్నారట. మిత్రరాజ్యాలు విజయుండితే ఇక్కడ విద్వేషం తాండవిస్తుందని పారిస్కి అనే జెర్మనుపత్రిక వ్రాస్తోంది.

విమాన బలోద్ధతి

8 వ అమెరికా విమానదళాధిపతి మేజర్ జనరల్ హెన్రీగారు మాట్లాడుతూ జర్మనీపై విమానదాడులు జరపటానికి విమానాలను కొత్తగా రప్పిస్తున్నామని 2 టన్నుల బాంబులేగాక ఇతరబాంబులు సమృద్ధిగా వున్నవనీ యుద్ధావసరమునకు ఇంకా హెచ్చు బాంబులను 48% హెచ్చుగా తయారుచేయగలమనీ చెప్పారు.

క్రొత్తపద్ధతి యుద్ధం

రాయిటర్సు విలేఖరి ఇల్లా వ్రాస్తున్నారు: జర్మనులకు ఆశ్చర్యం కలిగించే పద్ధతిని యుద్ధాన్ని సాగించటానికి ఇంగ్లండులో సైనికులకు ప్రత్యేకంగా శిబిరం పాగించి తర్ఫీదునిస్తున్నారు. పరాపాటికి మిత్రసేనలు ఉరికినపుడుఅతిరహస్యమైనవ్యూహంతో ఉండే టాంకులను, సాయుధ శకటాలను ఖండంపైకి నుప్పించేస్తారు. వీటి ఫిరంగిబారు వేగం, ఆయుధతత్వం జర్మనులకు తెలియనివి. రోమెల్ సేనలకు పలాయన మంత్రం గతిచేసిన సాయుధశకటదళాలు పాతరోజులవి. 2 వ రంగంలో క్రొత్త పద్ధతులు అవలంబించబడును. మంటలలోనుంచి గూడా నూనుకుపోగల పత్తా పిటికున్నది. టాంకు నిర్వహణకి చర్యలకు సాధ్యమైన వాటికన్నిటికి విరుగుడు ఇందు పెట్టబడినవి. చాలమంది సైనికులకు ఈ క్రొత్త పద్ధతులపై తర్ఫీదు సాగుతోంది.

ఉద్ధతుల బలాబలాలు

సోవియటు అంచనా

లండన్, జూన్ 22:—

సోవియటు వార్తాసంచికలో మిత్రబలములనుగూర్చి రమ్యను అంచనా లీక్రింది విధంగా ప్రకటింపబడినవి:—

సైన్యం:—బ్రిటిషు సామ్రాజ్యం నుండి పరోపాశంచే రంగానికి 2,500,000 మొదలు 3,000,000 అమెరికా సంయుక్త రాష్ట్రాలవారు 1,500,000 మొదలు 2,000,000 వరకు ప్రేంచివారు 500,000.

టాంకులు:—నెలకు 2,000 కెనడా 500 అమెరికా 3,000 జర్మనీ-ఆక్సిస్ రాజ్యాలు 3,000.

ఫిరంగిదళం:—బ్రిటను 3000 నెలకు కెనడా 1000 అమెరికా 6000 శత్రుబలం 4000.

విమానబలం:—బ్రిటను అమెరికా కెనడాల ఉత్పత్తి 1,0000 మొదలు 11,000 వరకూ, శత్రు ఉత్పత్తి 4000.

నౌకాబలం బ్రిటను కెనడాకలిపి నెలకు 3000,000 మొదలు 35,00,000 టన్నుల వరకు ఉత్పత్తి, అమెరికా గతసాలు 8,000,000 ఈసాలు 1,900,800 టన్నుల చొప్పున నెలకు హెచ్చుచున్నవి.

మదరాసు రేడియో

(30-6-1943 బుధవారం)

మదరాసు 1. 211 మీటర్లు. ఉదయం: 7-30 గం. స్వాగతం 7-40 గం 8 కార్డులు. 7-50 గం. తమిళమున వార్తలు. 8-0 గం. 8 కార్డులు. 8-15 గం. ఆంగ్లమున వార్తలు. 8-30 గం. సి. పి. రంగస్వామి అయ్యంగారు (వీణ) 9-0 గం. ముగింపు.

మధ్యాహ్నం: 1-0 గం. సి. పి. రంగస్వామిఅయ్యంగారు (వీణ) 1-30 గం. ఆంగ్లమున వార్తలు. 1-40 గం. 8 కార్డులు. 2-0 గం. తమిళమున వార్తలు. 2-5 గం. 8 కార్డులు. 2-10 గం. యం. సదాశివశాస్త్రి (గాత్రం) 2-30 గం. విద్యావిషయాలు. 3-0 గం. 8 కార్డులు. 3-30 గం. ముగింపు.

సాయం: 4-30 గం. స్త్రీలకై ప్రసారం. (ఇంగ్లీషు) 5-0 గం యూరోపియను సంగీతం. 5-30 గం. ఏ. ఐ. ఆర్. విద్వాంసుడు (గాత్రం) 5-45 గం. ఆర్. సుందరం పిళ్లై (నాగస్వరం) 6-15 గం. 8 కార్డులు. 6-30 గం. ఆంగ్లమున వార్తలు. 6 40 గం. జంత్రప మ్మేళనం. 7-0 గం. తమిళప్రసంగం. 7-10 గం. ఆర్. సుందరంపిళ్లై (నాగస్వరం) 7-35 గం. తమిళమున వార్తలు. 7-45 గం భజనం. 8-0 గం. బి. వరదరాజ అయ్యంగారు (గాత్రం) 8-30 గం. అమెరికావారి అభిప్రాయములు. 8-45 గం. పేపలిరాత్రి (తెలుసువాటిక) 9-15 గం. స్థానిక ప్రకటనలు. 9-20 గం. ఆంగ్లమున వార్తలు. 9-30 గం. బి. బి. సి. వార్తలు. 9-45 గం మదరాసు 2 లో వలె. 10-0 గం. సైనికులకై ప్రసారం. 10-30 గం. ముగింపు.

మదరాసు 2. 48.73; 41.27 మీటర్లు. ఉదయం: 7-30 గం. నుండి 7-40 గం. మదరాసు 1 లో వలె. 7-40 గం. తెలుగులో వార్తలు. 7-50 గం 8 కార్డులు. 8-0 గం. నుండి 9-0 గం. వరకు మదరాసు 1 లో వలె. 9-0 గం. ముగింపు.

మధ్యా: 1-0 గం నుండి 2-0 గం వరకు మదరాసు 1 లో వలె. 2-0 గం. 8 కార్డులు. 2-5 గం. తెలుగులో వార్తలు. 2-10 గం. నుండి 8-0 గం. వరకు మదరాసు 1 లో వలె. 8-30 గం. ముగింపు.

సాయం: 4-30 గం. నుండి 5-30 గం. వరకు మదరాసు 1 లో వలె. 5-30 గం. గానలహరి. 5-45 గం. నుండి 6-15 గం. వరకు మదరాసు 1 లో వలె. 6-15 గం. మళయాళంలో వార్తలు. 6-22 గం. కన్నడమున వార్తలు. 6-30 గం. నుండి 7-10 గం వరకు మదరాసు 1 లో వలె. 7-10 గం. గ్రామీయులకై ప్రసారం. (తెలుగు) 7-45 గం. నుండి 9-20 గం. వరకు మదరాసు 1 లో వలె. 9-20 గం. విరామం. 9-30 గం. బి. వరదరాజ అయ్యంగారు (గాత్రం) 10-0 గం. నుండి 10-30 గం. వరకు మదరాసు 1 లో వలె. 10-30 గం. ముగింపు.

అఖిల భారత వాతావరణం

పూనా, జూన్ 29:—

(1) అత్యధిక (2) అల్పోష్ణములు (3) కడచిన 24 గంటలలో వానపడ్డ వివరాలు జూన్ 25 వ తేదీ ఉదయం 8 గంటల వరకు లెక్కలు దినపత్రికటింప బడియున్నది.

	(1)	(2)	(3)
అలహాబాదు	108	85	0
బొంబాయి	90	81	0
కలకత్తా	92	79	0
కాన్పూరు	101	85	0
కటకం	95	85	—
డార్జిలింగ్	0	0	0
ఢిల్లీ	103	81	0
డేరా డన్	95	77	0
జబల్పూర్	116	85	0
కరాచి	90	83	0
లాహోరు	106	78	0
లక్నో	105	86	0
మదరాసు	96	81	0
నాగపూరు	97	81	0
పాట్నా	104	80	0.6
పెషావరు	103	0	0
షిలాంగ్	77	62	0.4
సిమ్లా	0	0	0

మదరాసు ధరలు

వేరుసెనగ

మద్రాసు, జూన్ 29:—

(581 పౌ॥ బా॥ 1-కి ఎక్సు బోస్తాగిడ్డంగులు)

క్రొత్తరకం మెషీనుపప్పు ఆఫీసురకం		
,, ,, ,,	89-0-0	90-0-0
వేరుసెనగనూనె (ఇంగ్లీషుకాండి 500 పౌనులు గలది 1-కి చొప్పురకం		స్టాకులేదు
ఎక్సుపెల్లర్	170-0-0	171-0-0
టెంకాయనూనె 38 పౌనులు గల డబ్బా 1-కి		17-4-9
ఆముదము (మిల్ డిలివరీ) ఎక్సుపెల్లరు కర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులు గలది 1-వరకం		215-0-0
వక్కర		
కాన్పూరు	42-9-8	44-15-9

యం. యు. సి. సోకి

మదరాసు, జూన్ 29:—

పైపందెముల రెండవ సెమిఫైనలులో నిన్నసాయంత్రం యం. యు. సి. జట్టు మదరాసు మెడికలు కాలేజిజట్టును 2-1 గోలులతో ఓడించి కడపటి పోటీకి నిలిచెను. కడపటి ఆట రేపు సాయం 6 గంటలకు యం. యస్. యం. రైల్వేజట్టుకును యం. యు. సి. జట్టుకును జరుగును.

బంగారు వెండి ధరలు

చెన్నపురి, జూన్ 29:— 1-0 గం.

పవరను 1-కి	(బోకు ధర)	58-0-0
పవరను 1-కి	(చిల్లర ధర)	58-4-0
పెట్లా బంగారు	(తులం)	82-0-0
గోల్డు మూసా తులము 1-కి		81-4-0
సీమ వెండి తులము 100-కి	(రెడి	122-12-0
వెండి తులం 1-కి		1-4-0

లోహపు మార్కెటు

మదరాసు, జూన్ 29:—

ఇనుముకమ్మచీలలు 1 "నుండి 2" పౌను 1 కి రూ 2-4-0, డిటో 3 "నుండి 6 పౌను 1 కి రూ 1-12-0.

ఇనుముచట్టం చీలలు 20, 5-8-0 18, 6-0-0 16 బి. డబ్ల్యు. జి. పౌను 1 కి 5-8-0.

ఇనుము తొయ్య మరచీలలు షిలింగు 1 కి రూ 6-0-0.

చేతిపంపులు నెం. 2. రూ 28-0-0

గొట్టపూతులపంపులు 1¼" 1½" రూ 12-0-0

కుళాయిల ఇత్తడిమూతలు ½" రూ 2-8-0 ¾" రూ 3-8-0.

ఉక్కు చదరపు రేకులు హండ్రెడ్ వెయిట్ రూ 70-0-0

ఎం. ఎస్. కాండు రేకులు ¼" రూ 55. 3/8" రూ 45. ½" రూ 40.

ఉక్కు రేకులు 4" × 2" × 2" 13 రేకుల కట్ట రూ 50 నుండి 65.

మలాముతీగెలు 26 బి. 100 డబ్ల్యు. జి. 24 బి. 80 డబ్ల్యు. జి. 22 బి. డబ్ల్యు. జి. రూ 80.

మలాముతీగెలు 16 నుండి 20 బి. డబ్ల్యు. జి. హండ్రెడ్ వెయిటు రూ 350 నుండి 480.

యం. యస్. అడ్డగడియములు మరలు ½" 3/8" ⅛" రూ 3. రూ 1. రూ 1.

ఇత్తడి సుండ్రనికడ్డీలు ¼" నుండి 1" రూ 4-0-0 యల్. బి.

సుండ్రని రాగికడ్డీలు ¼" నుండి 1" పౌను 1 కి రూ 5-0-0.

తీగెలు 3/16" నుండి ½" రూ 180 నుండి 150.



The Defence Services offer you a job with good rates of pay, free accommodation, food and clothing. Prospects of advancement are excellent; on enrolment into the Royal Indian Navy, the Indian Army or the Indian Air Force, you will receive not less than Rs. 60/- p.m. and further increases depend upon your ability. An ambitious and keen man will go forward rapidly.

Once you enlist into the Defence Services as a combatant clerk, you enjoy all the amenities of service life. Plenty of sport, with all kit provided, and every facility for pleasant recreation. Your health will be carefully guarded; all medical, hospital and Dental treatments are free.

If you have matriculated, or passed an equivalent examination, or possess clerical experience and are able to read English and write it legibly..... here is your chance to make headway and assist India in her great war effort.

Visit the nearest Technical Recruiting Office to-day and make your application.

They are at the following addresses :-

BANGALORE : Cornwallis Barracks, Trinity Road.
BEZWADA : "Sorab Manor", Bunder Road.
COIMBATORE : Trichy Road.
MADRAS : Fudupet Lines, Mount Road P. O.
TRICHINOPOLY : Madura Road.
TRIVANDRUM : Bharat Building, Railway Station Road.

G.D.67

Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty Street, Madras.